కానరాని చిరుత కదలికలు

ప్రజాశక్తి - రాజానగరం

మూడు రోజులుగా దివాన్ చెరువు అటవీ ప్రాంతం, సమీప గ్రామాల్లో చిరుతపులి కదలికలు ఎక్కడా కనిపించలేదని జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్.భరణి తెలిపారు. చిరుత కోసం 50 మంది సిబ్బంది గాలిస్తున్నారన్నారు. చిరుతను పట్టుకునేందుకు దివాన్‌చెరువు అటవీ ప్రాంతాల్లో 105 ట్రాప్ కెమెరాలు, 10 సిసి కెమెరాలు, 7 ట్రాప్ కేజ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని చెప్పారు. ట్రాప్ కెమెరాల్లో చిరుతపులి కదలికలు నమోదు కాలేదని తెలిపారు. చిరుత వేరే ప్రాంతానికి తరలిపోయింది అనడానికి కూడా ఎక్కడా గుర్తులు కనిపించలేదని తెలిపారు. అయితే చిరుతను గుర్తించి పట్టుకోడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నారన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

29 కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన నాలు లేబర్ కోడ్‌లను తగ్గించాలంటూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం శ్యామలా సెంటర్‌లో సోమవారం ధర్నా జరిగింది. బ్లాక్ డేలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందరబాబు, ఎఐటియుసి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు కె.జోజీ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సుందరబాబు మాట్లాడుతూ మోజారిటీ కోల్పోయినా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తామని మోడీ సర్కారు ప్రకటించడం అన్యాయమన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఇవన్నీ యజమానులకు అనుకూలంగా ఉన్నాయన్నారు. కార్మికులను బానిసలుగా మార్చేందుకే ఈ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. వేతనాలకోడ్-2019ను యజమానులకు అనుకూలంగా మార్చేసిందన్నారు. తాను ఎంచుకున్న క్లాజులనే కేంద్రం ఇందులో చేర్చిందన్నారు. 2019 నవంబర్‌లో ముసాయిదా నిబంధనలు రూపొందించి వాటిపై స్పందనలు అడిగిందన్నారు. కార్మిక సంఘాల వివరణలతో కూడిన స్పందనలు ఇచ్చాయన్నారు. వీటిని పరిగణలోకి తీసుకోకుండా బిజెపి ప్రభుత్వం మళ్లీ 2020 జులైలో ముసాయిదా ప్రకటించిందన్నారు. కాని ఇప్పటికీ అంతిమ నిబంధనలను ఫైనలైజ్ చేయలేదన్నారు. 1957 కార్మిక మహాసభ సిఫార్సులు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు నిర్ణయించాలనే నిబంధనను తొలంగించే అవకాశమూ లేకపోలేదన్నారు. కనీస వేతనాల నిర్ణయం, బోనస్ లెక్కింపు, వాటి సకాల చెల్లింపులు, వేతనాలకు అనుబంధంగా ఉండే ఓవర్ టైమ్, ఇన్సింటివ్ చెల్లింపు తదితర ముఖ్య అంశాలన్నీ ఈ కోడ్‌లో నీరుగారాయన్నారు. వేర్వేరు రంగాలకు సంబంధించిన చట్టాలను సైతం మార్చేసి ఒకే కోడ్‌ను తెచ్చిందన్నారు. దీని వల్ల కార్మికుల వర్కింగ్ కండీషన్లపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. యజమానులు వారికిష్టం వచ్చిన విధంగా వాటిని అన్వయించే ప్రమాదం ఉందన్నారు. గతంలో పారిశ్రామిక వివాదాల చట్టం ద్వారా కార్మికుల సమస్యలకు పరిష్కారం దొరికేదన్నారు. నూతన కోడ్ వల్ల ఇది నీరుగారు తుందన్నారు. కార్మికులకు ఎటువంటి హక్కులు లేని ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్‌ను తీసుకొచ్చిందన్నారు. కార్మికులను ఇష్టం వచ్చినప్పుడు పెట్టుకోవడం, లేనప్పుడు తొలగించడానికి యజమానులకు అవకాశం ఇచ్చిందన్నారు. సామాజిక భద్రత కోడ్‌లో కొన్ని సామాజిక భద్రతా చట్టాలను ఎత్తేశారన్నారు. సెస్‌ల వసూలు ఆగిపోతుందన్నారు. అసంఘటిత కార్మికుల సామాజిక భద్రత కోసం అవసరమైన నిధులను కేటాయించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఇకపై ఉండదన్నారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ పథకాలను కూలగొట్టే అవకాశం కేంద్ర ప్రభుత్వానికి వచ్చిందన్నారు. వీటికి చేసే చెల్లింపులను తగ్గించే అధికారం నోటిఫికేషన్ ద్వారా మార్పులు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి వచ్చిందన్నారు. ఈ స్కీమ్‌ల నుంచి ఏ సంస్థ అయినా బయటకు వెళ్ళొచ్చన్నారు. గ్రాట్యూటీపై సీలింగ్‌లు దీనిలో కూడా కొనసాగుతాయన్నారు. స్కీం వర్కర్లకు కోడ్‌ల్లో ఎక్కడా గుర్తింపు లేదన్నారు. వారిని ఎప్పుడైనా ఆపేసే అధికారం ప్రభుత్వానికి వచ్చిందన్నారు. దీనిపై కోర్టులు కూడా ఏమి చేయలేని పరిస్థితి వస్తుందన్నారు. వీటికి వ్యతిరేకంగా అందరూ పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.పవన్, జిల్లా కార్యదర్శి బివిఎన్.పూర్ణిమరాజు, రైతు సంఘం నాయకులు పడాల రామకృష్ణ, ఐ.సుబ్రహ్మణ్యం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, రాజా, నాయకులు రాంబాబు, అశోక్, ఎం.శ్రీనివాస్, ఎఐటియుసి నాయకులు ఎస్.రమణ, జివి.రామారావు, కె.అప్పలనాయుడు, వెంకట రావు, సత్తిబాబు, ముత్యాలు, కళ్యాణ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు

మొక్కలు నాటుతున్న కలెక్టర్, ఎంఎల్

పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందాం

కలెక్టర్ ప్రశాంతి, ఎంఎల్ఎ గోరంట్ల

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందామని కలెక్టర్ పి.ప్రశాంతి, రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో డ్వామా ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా "అకిరా మియా వాకీ" మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి మండలంలో ఐదు నుంచి పది వరకు ప్రదేశాలను గుర్తించి కనీసం 25 సెంట్లు స్థలాన్ని ఈ మొక్కల పెంపకానికి చర్యలు తీసుకుంటామన్నారు. 2,600 మొక్కలను నాటేందుకు రూరల్ ఎంఎల్ఎ బుచ్చయ్య చౌదరితో కలిసి ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటడం కాకుండా వాటి నిర్వహణ బాధ్యతలు స్వీకరించాలన్నారు.

ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. పంట భూములను, అడవులను నివాస ప్రాంతాలుగా మార్చడం వల్ల మొక్కలును నాటే స్థలం లేకుండా పోయిందన్నారు. పశుపక్ష్యాదులు కూడా స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు నేడు లేవన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ జి.నరసింహులు, డ్వామా ఇన్‌ఛార్జి పీడీ ఆర్.శ్రీరాములునాయుడు, జిల్లా అధికారులు ఎస్.మాధవరావు, ఎన్‌వివిఎస్.మూర్తి, జి.స్వామి నాయుడు, కెఎస్.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు

రాజమహేంద్రవరం కమిషనర్ కేతన్‌గార్గ్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర ఆహార పదార్థాల విక్రయ కేంద్రాల్లో నాణ్యమైన పదార్థాలు విక్రయించేలా చర్యలు చేపట్టామని కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు వివిధ మాధ్యమాల ద్వారా ఆహార పదార్థాల తయారీ, విక్రయ కేంద్రాలపై ప్రజల నుంచి పలు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో 'ఈట్ రైట్ కాంపెయిన్' పేర నగరపాలక సంస్థ మూడు కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. ఇవి ఆయా కేంద్రాలను పరిశీలించి చర్యలు తీసుకుంటున్నాయన్నారు. ఇప్పటి వరకూ దేవిచౌక్, కంబాలచెరువు, ఈట్ స్ట్రీట్, జిఎన్‌టి రోడ్, జెఎన్.రోడ్, ఆర్‌టిసి కాంప్లెక్స్ రోడ్డులోని విక్రయ కేంద్రాలపై దృష్టి సారించామని తెలిపారు. అలాగే ప్రధానమైన హోటళ్లు, రెస్టారెంట్లను కూడా తనిఖీ చేశాయన్నారు. కొన్ని పెద్ద హోటళ్లలోనూ అపరిశుభ్ర వాతావరణం ఉన్నట్టు గుర్తించి నోటీసులు ఇచ్చామన్నారు. కొన్ని చోట్ల నిల్వ ఆహార పదార్థాలను గుర్తించామన్నారు. దీనిపై 10 హోటళ్లకు నోటీసులు జారీ చేశామన్నారు. రెండు చోట్ల శ్యాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపామన్నారు. ఈ సందర్భంలోనే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి కూడా కృషి చేస్తున్నామని తెలిపారు. ముందుగా ఆహార విక్రయ కేంద్రాల వారిని అప్రమత్తం చేసామని, అపరిశుభ్ర వాతావరణం కలిగియున్న హోటళ్లకు రూ.17,500 అపరాధ రుసుం వసూలు చేశామని తెలిపారు. కమిటీలు మరింత జవాబుదారీ తనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహార పదార్థాలు అందేలా చూడాలన్నారు.

పడాల మృతికి ప్రెస్ క్లబ్ సంతాపం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కోస్తా సమయం పత్రిక సంపాదకులు, సీనియర్ పాత్రికేయులు పడాల వీరభద్రరావు మృతికి ప్రెస్‌క్లబ్ సంతాపం తెలిపింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సారధి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో సోమవారం పండాల సంతాప సభ నిర్వహించారు. తొలుత పడాల వీరభద్రరావు చిత్రపటానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సంతాప సభలో అధ్యక్షులు సారధి మాట్లాడుతూ పడాల వీరభద్రరావు మృతి రాజమండ్రి పాత్రికేయ లోకానికి తీరని లోటు అన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ఆయన్ని కోల్పోవడం చాలా బాధాకరమైన విషయన్నారు. పడాల కుటుంబానికి ప్రెస్ క్లబ్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కృష్ణ కుమార్, మండేల శ్రీరామ్మూర్తి, శైలేంద్ర, కోస్తా సమయం ఉప సంపాదకులు చీకట్ల శివన్నారాయణ, యర్రా ఉమామహేశ్వరావు, శ్రీనివాస్ యాదవ్, రమేష్ రాజా, రత్నకిషోర్, సోమరాజు, గోపి, ఫోటోగ్రాఫర్ సత్యనారాయణ, రాజమహేంద్రి విద్యాసంస్థలు అధినేత టికె.విశ్వేశ్వరండ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి- చాగల్లు

ప్రయివేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఎంఇఒలు యు.గురనాథం, సిహెచ్.శుభాకర్ సూచించార. స్థానిక ఎంఆర్‌పి కార్యాలయంలో ప్రయివేటు పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం విద్య పట్ల చాలా శ్రద్ధ కనబరుస్తుందన్నారు. పాఠశాలను శుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులను తరలించే వాహనాలు ఫిట్‌నెస్‌ను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలన్నారు. నిర్దేశించిన సమయంలోనే తరగతులు నిర్వ హించాలని, సెలవు రోజుల్లో పాఠశాలలను తెరువరాదన్నారు. ఈ సందర్భంగా ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలు ఎంఆర్‌పికి 40 కుర్చీలను అందించారు.

మినీ స్టేడియం ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి - నిడదవోలు

నెలరోజుల్లో నిడదవోలులో మినీ స్టేడియం ప్రారంభం అవుతుందని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించటం పట్ల నిడదవోలు మినీ స్టేడియం సాధన పోరాట కమిటీ కన్వీనర్ జువ్వల రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నిడదవోలు పట్టణంలో ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్లో నియోజకవర్గం స్థాయి అండర్ -1 4.17బాల బాలికల క్రీడా సెలెక్షన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దీనికి ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వల రాంబాబు మాట్లాడారు. నిడదవోలు మినీ స్టేడియం ప్రారంభంపై మంత్రిగారికి గురు తచేశారు. దీనికి వెంటనే మంత్రి స్పందించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరి తరపున మంత్రికి రాంబాబు ధన్యవాదాలు తెలిపారు.

కార్టూ'నిజం'



జిల్లాలో పలుచోట్ల 'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి - యంత్రాంగం

కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఎంఎల్ఎలు, కూటమి నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి వందరోజుల్లో ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరించారు.

కడియం : మండలంలోని కడియపులంక జడ్‌పి ఉన్నత పాఠశాలలో సోమవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి హాజరై మాట్లాడారు. అనంతరం పొలం పిలుస్తుంది పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ, మార్గాని సత్యనారాయణ, వెలుగుబంటి రఘురాం, పంతం గణపతి, బోడపాటి గోపి, గట్టి సుబ్బారావు, మార్గాని ఏడుకొండలు, ఎంపిడిఒ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

కడియపులంకలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ గోరంట్ల

చాగల్లు : చాగల్లు మండలంలో సోమవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి వందరోజుల్లో ప్రభుత్వం చేసిన పలు కార్యక్రమాలను వివరించారు. ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎఎంసి మాజీ చైర్మన్ ఆళ్ల హరిబాబు, ఆళ్ల సూర్యప్రకాశరావు, ఎ.వెంకట్రావు, కోటేశ్వరరావు భాస్కరరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

గోకవరం : గోకవరం మండలం కృష్ణునిపాలెంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి కన్నబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. స్టిక్కర్లను అతికించారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ సంక్రాంతి లోపులో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కె అండ్ కెసిఆర్‌లో విద్యార్థులకు ఫీజు రాయితీ

ప్రజాశక్తి-నల్లజర్ల

ఐపిఎఫ్ బోర్డు ఎగ్జామ్‌లో అత్యధిక మార్కులతో పాటు, కాలేజ్ ఫస్ట్ సాధించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఇస్తున్నట్టు కళాశాల చైర్మన్ కంఠమని వసుంధరదేవి తెలిపారు. నల్లజర్లలోని కళాశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఫీజు రాయితీ పొందిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జి.దొరయ్య, మేనేజ్‌మెంట్ సభ్యులు సుంకర సుబ్బారావు, కొటారు గాంధీ, కొడాలి ఆంజనేయచౌదరి, కోరా కన్నయ్య, డి.లీలాకృష్ణ పాల్గొన్నారు. అలాగే క్రికెట్‌లో స్టేట్‌కి సెలెక్ట్ అయిన ఇ.సాయిజాన్సన్, 100 మీటర్ల పరుగు పోటీలకు ఎంపికైన కె.సంజనలను అభినందించారు.

'పొలం పిలుస్తోంది'తో రైతులకు వ్యవసాయ పరిజ్ఞానం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రైతులకు వ్యవసాయంపై పరిజ్ఞానం పెంపొందించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎఒ ఎం.విశ్వాసరావు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం, సాంకేతిక పరిజ్ఞానం, నూతన వంగడాలు సాగు వివరాలు, పంటల ఉత్పత్తి పెంచడానికి, సాగు ఖర్చు తగ్గించడానికి ఇందులో పలు సూచలను చేస్తారన్నారు. ప్రతి మంగళ, బుధ వారాల్లో నాలుగు గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాల్లో వ్యవసాయ అధికారులు రైతులతో ముఖాముఖి మాట్లాడతారన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పెరవలి : వ్యవసాయ, అనబంధ శాఖల ఆధ్వర్యంలో ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎఒ మేరీకిరణ్ తెలిపారు. అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని తెలిపారు. ఈ వారం కాకరపర్రు, పెరవలి గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

చిక్కాలలో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం చిక్కాలకు చెందిన సంసాని గంగరాజు(43) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ కె.నరేంద్ర తెలిపిన వివరాల మేరకు అదే గ్రామానికి చెందిన పెదపాటి పండు, సంసాని గంగరాజు గొడవపడ్డారు. మనస్థాపం చెందిన గంగరాజు ఆదివారం సాయంత్రం తన ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గంగరాజు భార్య సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

రఘురామ, నానాజీలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

దళిత వైద్యునిపై దాడికి దిగిన జనసేన ఎంఎల్ఎ పంతం నానాజీ, అంబేద్కర్ ఫెక్సీని చించేసని ఎంఎల్ఎ రఘురామకష్ణంరాజులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్వతంత్ర జనతాపార్టీ(రిపబ్లిక్) ఛీఫ్ బర్రె ఆనంద్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో కుల వివక్షత కలిగిన ప్రజా ప్రతినిధులు వెనక ఉండి దళితులు, గిరిజనులపై దాడులు చేయించేవారని, నేడు ఆ స్థాయి దాటి వారే ప్రత్యక్ష దాడులకు పాల్పడుతున్నారన్నారు. కులోన్మాదులను ఉత్తేజపరుస్తూ, రాక్షస ఆనందాన్ని పొందుతున్నారు. రాజకీయ ఎదుగుదల కోసం ఎస్‌సిలను బలిపశులను చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజ్ విద్యార్థుల కోసం కేటాయించబడిన క్రీడా ప్రాంగణంలో బయట వ్యక్తులు వచ్చి కబ్జా చేయడం, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వంటి చేష్టలను వ్యతిరేకించిన ప్రభుత్వ డాక్టర్ ఉమా మహేశ్వరరావుపై ఎంఎల్ఎ పంతం నానాజీ స్వయంగా దాడి చేయడం చూస్తుంటే, ఇలాంటి వ్యవహారాలు చేయించడానికే ఎంఎల్ఎగా గెలిచారా? అనే అనుమానం వస్తుందన్నారు. దేశానికి భవిష్యత్తును ప్రసాదించిన అంబేద్కర్ ఫ్లెక్సీని చించిన ఎంఎల్ఎ రఘురామ కష్ణంరాజు దేశద్రోహులను, కులోన్మాదులను ఉత్తేజపరుస్తూ, రాక్షసానందాన్ని పొందుతున్నారు. నానాజీపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు, రఘురామకష్ణ రాజుపై దేశద్రోహం, అట్రాసిటీ కేసులు పెట్టి అరెస్టు చేయాలన్నారు.

గుణాత్మక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

గోకవరం : గుణాత్మక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యశాఖాధికారి ఇవిబిఎస్.నారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. కృష్ణుడు పాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం ఆయన పరిశీలించారు. విద్యార్థుల నోటుబుక్స్ పరిశీలించి పలు సూచనలు చేశారు . విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు. పాఠశాల రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని హెచ్ఎంను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఇన్‌స్పైర్ మనక్ ప్రాజెక్టులను త్వరగా సబ్‌మిట్ చేయాలన్నారు.

హామీలు అమలు చేస్తాం : ఎంఎల్ఎ మద్దిపాటి

ప్రజాశక్తి - గోపాలపురం

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అము చేస్తామని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. సోమవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని 85 పంచాయతీల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. మండలంలో రూ.3.50 కోట్ల ఉపాధి నిధులతో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీలు, ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ పనులను చేపడతామన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి100 రోజులు పూర్తయిందని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ పథకాలు అమలు చేస్తూ, అభివృద్ధి పనులు చేపడుతున్నామనాన్రు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొత్తపల్లి శామ్యూల్‌జవహర్, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జడ్‌పిటిసి సభ్యులు కె.లలిత, టిడిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి - చాగల్లు

పోషకాహారంపై అవగాహన కార్యక్రమం సోమవారం దుర్గమ్మ గుడి వద్ద 61వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ సూపర్‌వైజర్ పివి.పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది బి.నీలిమ, పి.విజయకుమారి, జి.గంగాభవాని తదితరులు పాల్గొన్నారు

క్రీడా వికాస కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలి

ప్రజాశక్తి - సీతానగరం

క్రీడా వికాస కేంద్రాల అవస్యకత గుర్తించి తక్షణం మరమ్మతులను పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సీతానగరంలోని క్రీడా వికాస కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం వల్ల దెబ్బతిన్న క్రీడా వికాస కేంద్రంలోని ఇండోర్ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనుల పురోగతిని ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఆర్ అండ్ బి అధికారి ఎస్ బివి.రెడ్డి, జిల్లా క్రీడా సాధికారికత అధికారి డివివి.శేషగిరి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఒ రమేష్, సచివాలయ సిబ్బంది ఉన్నారు

సమాజంలో మహిళలది కీలక పాత్ర

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

సమాజంలో మహిళలది కీలక పాత్ర అని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు అన్నారు. మహిళా సాధికారత విభాగం తరపున సోమవరం మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థినులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కళాశాలలో బాలికలకు అందిస్తున్న సౌకర్యాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలను గురించి వివరించారు. ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళలు ఆంట్రప్రెన్యూర్షిప్‌గా మారాలన్నారు. అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ సెల్ఫ్ డెవలప్‌మెంట్‌ను పెంపొందించుకోవాలన్నారు. డాక్టర్ సీతామహాలక్ష్మి మట్లాడుతూ సంగీతం, నృత్యంలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని, దీన్ని ఆసక్తి ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జీవకారుణ్య సంఘాన్ని సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ఆర్ట్స్ కళాశాలలో మైక్రోబయాలజీ విద్యార్థులు సోమవారం జీవకారుణ్య సంఘం వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఆధ్యాపకులు బియ్యం, కూరగాయలను సమకూర్చారు. అక్కడ పరిసరాలను శుభ్రం చేశారు. వృద్ధులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైక్రోబయాలజీ విభాగం అధిపతి టి.సోని, లెక్చరర్, డాక్టర్ టి.సుజాత, రికార్డు అసిస్టెంట్ టివివి.రమణ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - గోపాలపురం, గోకవరం

గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 7 పిహెచ్‌సిల పరిధిలోని పారిశుధ్య కార్మికులకు, ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు సుమారు వందమందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందించారు. వ్యాధుల పట్ల, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రాజమండ్రి జిఎస్ఎల్ హాస్పిటల్ నుంచి పది మంది వరకూ వైద్యులు వచ్చి వైద్యసేవలు అందించారు. ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు, డిసిహెచ్ఎస్ అధికారి పద్మశ్రీ రాణి ముఖ్యఅతిథిలుగా హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చైతన్య రాజు, వైద్యులు భవ్య, మనీషా, రమ్య, హాస్పటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ జేష్ట శ్రీనివాసరావు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోకవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ వనజాకుమారి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గోకవరం, సీతానగరం మండలాలకు చెందిన 52 మంది ఈ వైద్య పరీక్షలకు హాజరయ్యారు. వీరందరికీ ముందస్తు చర్యగా రేబిస్, కామెర్ల వ్యాక్సిన్ వేశారు. వీరందరికీ అవసరమైన మందులు, పిఎంజెఎవై కార్డులు అందించారు. విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒలు డిఎన్.మూర్తి, వైఎస్.రాయుడు, ఎ.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కుసుమకు సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ బహుమతి

ప్రజాశక్తి- కడియం

కడియం మండలం మురమండ శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని కిమిడి కుసుమకు సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ బహుమతి దక్కింది. పాలకొల్లులో జరిగిన శ్రీ సరస్వతీ విద్యాపీఠం విజయవాడ సమితి స్థాయి సైన్స్ ఫెయిర్‌లో కుసుమ పాల్గొంది. సెప్టెంబరు 28, 29 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనున్నట్టు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయలు,కమిటీ సభ్యులు విద్యార్థినిని అభినందించారు.

నేరాలు ఘోరాలు

ఉద్యోగం పేరుతో మోసం

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లిలంక గ్రామానికి చెందిన తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు పులిదిండి ఆనంద్ తనకు పారిశుధ్య విభాగంలో ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బు తీసుకుని మోసం చేసినట్లు అదే గ్రామానికి చెందిన నక్కా దుర్గాప్రసాద్ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆనంద్ చెప్పిన ఒక మహిళ నెంబర్‌కు ఫోన్ పే ద్వారా రూ.50,000 చొప్పున మొత్తం రూ.రెండు లక్షలు చెల్లించానని, ఆనంద్ ఫేక్ లెటర్ సృష్టించి మోసం చేసినట్లు వాపోయారు. దీంతో కలెక్టరేట్ గ్రీవెన్ సెల్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పేకాట శిబిరంపై పోలీసులు దాడి ఐదుగురిని అరెస్టు చేశారు. నగర పంచాయతీ పరిధిలోని మట్టాడివారిపాలెంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్టు సమాచారం అందడంతో ఇన్‌ఛార్జి ఎస్ఐ జె.భాను ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.19,340 నగదు, 4 బైకులు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

ఫ్లెక్సీ చించివేతపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం పెద్ద వంతెన వద్ద ఏర్పాటు చేసిన ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఫ్లెక్సీని ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్టు పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు గ్రామానికి చెందిన టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొప్పిశెట్టి వాసు తెలిపారు. ఎంఎల్ఎ వేగుళ్ల పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

కాల్వలో పడి వ్యవసాయ కూలీ మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాస్తూ పంట కాలువలో పడి వ్యవసాయ కూలీ మృతి చెందిన సంఘటన సోమవారం మూలస్థానంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మూలస్థానం ఇందిరా కాలనీ వినాయక టెంపుల్ స్ట్రీట్‌లో ఉంటున్న కుడిపూడి రుద్రయ్య (31) వ్యవసాయ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని జీవనం సాగిస్తుంటాడు. స్థానిక పంట పొలాల్లో వ్యవసాయ పనులకు వెళ్లిన రుద్రయ్య ఇతర కూలీలతో చెప్పి బహిర్భూమికి వెళ్ళాడు. ఎంత సేపటికీ రుద్రయ్య తిరిగి పనికి రాకపోవడంతో ఇతర కూలీలు వెతుకడం ప్రారంభించారు. స్థానిక పంట కాలువలో రుద్రయ్య మృతదేహాన్ని గుర్తించారు. రుద్రయ్యకు ఫిట్స్ వ్యాధి ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఫిట్స్ వచ్చి కాలువలో పడి ఊపిరాడక మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు రుద్రయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. రుద్రయ్యకు భార్య ఒక పాప, బాబు, తల్లి, తండ్రి సోదరి ఉన్నారు.

కాలువలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండలంలోని కోరంగి పంచాయతీ పాతకోరంగిలో ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బత్తుల బాలరాజు (45) సోమవారం స్థానిక మురుగు కాలువలోకి కాళ్లు కడుక్కోవడానికి దిగే సమయంలో గుండె నొప్పి రావడంతో అదుపుతప్పి పడిపోయాడు. అది చూసిన అక్కడున్న కొందరు ఆ వ్యక్తిని పైకి తీసే సమయానికి మృతి చెందినట్లు గుర్తించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య కువైట్‌లో బతుకుదెరువు కోసం వెళ్లింది.

ఐసిడిఎస్ పీడీకి వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకులు

ఐసిడిఎస్‌లోకి అదానీ ప్రవేశాన్ని అడ్డుకుంటాం

ప్రజాశక్తి - కాకినాడ

ఐసిడిఎస్ వ్యవస్థలోకి అదానీ ప్రవేశాన్ని అడ్డుకుంటామని అంగన్వాడీ యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం ఈ మేరకు ఐసిడిఎస్ పీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లలో అదానీ వాలంటీర్ల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 26న కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ వ్యవస్థను ప్రయివేటీకరణ చేసేందుకే అదాని వాలంటీర్లను ప్రవేశపెడుతున్నారని విమర్శించారు. సిఎస్ఆర్ నిధులను పేదలకు ఖర్చు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉండగా అదానీ యాజమాన్యం నేరుగా ప్రభుత్వ కార్యకలపాలలో చొరబడడాన్ని మానుకోవాలని హెచ్చరించారు. లేదంటే ఈ నెల 26న ధర్నాతో ఉద్యమాన్ని ప్రారంభిస్తామన్నారు. పీడీని కలిసిన వారిలో అర్బన్ కార్యదర్శి ఎంకె. జ్యోతి, కాకినాడ రూరల్ కార్యదర్శి వీర మణి, రూరల్ కోశాధికారి వరలక్ష్మి ఉన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - కాకినాడ

రక్తదానం ప్రాణదానంతో సమానమని అడిషనల్ డిఎంహెచ్ఒ డాక్టర్ ఆర్ రమేష్ అన్నారు. సోమవారం స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేయడానికి ముందుకొచ్చిన విద్యార్థులను అభినందించారు. ఒక వ్యక్తి రక్తదానం వలన నలుగురి ప్రాణాలు కాపాడవచ్చునని, అన్నిటికంటే గొప్ప దానం రక్తదానమని అన్నారు. విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలు గా నిలవాలని పిలుపునిచ్చారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తామని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎప్పటికప్పుడు రక్తదానం చేస్తూ ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు, డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ పిఒలు టి.తేజేశ్వరరావు, ఐ.గౌరీప్రియ, ఎల్.దివాకరరావు పాల్గొన్నారు.

శ్రీ ప్రకాష్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో మూడు రోజులపాటు జరిగిన సిబిఎస్ఇ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అన్ని విభాగాల్లో విశేష ప్రతిభతో పతకాలు సాధించడమే కాకుండా అక్టోబర్‌లో హిమాచల్ ప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజేతలు కొల్లి నయన, గీతాంజలి భైరవి, ఎం శాంతిజ్యోతి, మౌపర్ణదాస్, డి.నిశితసాయి, టి.సాయి సుదీక్ష, ఎం.దర్శిక, ధరణిశ్రీ కార్తికేయ, జాయ్ రెజీనా, టి.సాయి శర్వన్, ఎ.సృజన్, వేద్ తివారి, అబిక్ భట్టాచార్య, డి.ప్రహర్ష, కె.వెంకయ్య నాయుడు, కె.హితేష్, ఆయుష్మాన్, పి.అశ్విన్, సిహెచ్ విజయధర్, డిఎస్ఎస్.విఖ్యాత్, ఎన్.వెంకటధనుష్‌లను, కోచ్‌లు పి.వేణు, ఎన్.శ్రీరామ్ లను స్కూల్ డైరెక్టర్ సిహెచ్.విజయప్రకాష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జాయింట్ సెక్రటరీ చిట్టూరి సమీరా, ప్రిన్సిపల్ ఎంవివిఎస్.మూర్తి, అకడమిక్ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ఉందని గ్రామీణ వైద్యులకు ఉందని కాకినాడ సిటీ హాస్పటల్ గ్యాస్ట్రో వైద్యులు అల్లు రవికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సాయి శుభ రెసిడెన్సిలో బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్యామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన గ్రామీణ వైద్యుల సమావేశంలో ఆయన మాట్లా డారు. వర్షాకాలంలో సంభవించే మలే రియా, డెంగూ, చికెన్‌గున్యా, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించాలన్నారు. ఫాస్ట్ ఫుడ్ యుగంలో ప్రతి ఒక్కరు గ్యాస్ ట్రబుల్ సమస్యలు ఎదుర్కొంటున్నారని గ్రామీణ వైద్యులు గ్యాస్ట్రిక్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వివి.కృష్ణారావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ పరిధిలో మాత్రమే వైద్యం అందించి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రోగులను తరలించాలన్నారు. గ్రామీణ వైద్యుల పేరుకు ముందుగానీ వెనుక గాని ఎటువంటి డిగ్రీలు పెట్టకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పదిలం బెన్నిబాబు, ఎస్.రామలక్ష్మణరావు, వైఎస్. మూర్తి, ఎంఎల్ఎం.జనార్ధన్, అతికినశెట్టి తమ్మారావు, అప్పారావు, పాల్గొన్నారు.

దశలవారీగా సూపర్ సిక్స్ పథకాల అమలు

ప్రజాశక్తి - కోటనందూరు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దివ్య

సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా అమలు చేస్తామని ఎంఎల్ఎ యనమల దివ్య అన్నారు. సోమవారం కోటనందూరు, తొండంగి మండలాల్లోని ఇండికపల్లి, ఎస్ఆర్.పేట, అప్పలరాజుపేట, టి.వెంకటాపురం, టి.తిమ్మాపురం గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని దివ్య ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గాడి రాజబాబు, అంకమ్మరెడ్డి రమేష్, పోతల సూరిబాబు, గాది రాము, వెలగా వెంకట కృష్ణారావు, దంతులూరి చిరంజీవ రాజు, యనమల రాజేష్, చింతమనేడు అబ్బాయి, బోడపాటి సత్యనారాయణ, ఎస్. రాజు పాల్గొన్నారు.

ఎఎల్‌ఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా వి.శేఖర్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలతో పనిచేయించిన వ్యాపార, వాణిజ్య సంస్థలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాలుగు మండలాల్లోని ప్రతి ఒక్క వ్యాపార సంస్థకు తప్పకుండా లేబర్ లైసెన్స్ పొంది ఉండాలన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం ఎస్ఐగా బి.మణికుమార్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇంద్రపాలెం ఎస్ఐగా విధులు నిర్వహించిన ఆయన ఇక్కడకు సాధారణ బదిలీల్లో భాగంగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

బాధితులకు నిమ్మకాయల రంగనాగ్ పరామర్శ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని హుస్సేన్‌పురం గ్రామంలో ప్రమాదంలో గాయపడిన టిడిపి నాయకులు నాయకులు తలారి శ్రీనివాస్, ముప్పిడి వెంకటరమణలను ఎంఎల్ఎ చినరాజప్ప తనయుడు రంగనాగ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు చల్లా బుజ్జి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత పొందవచ్చునని మున్సిపల్ ఛైర్‌పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. సోమవారం స్థానిక లింగవరం కాలనీ ఆవరణలో జెవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే దసరా మహోత్సవాలకు రాట ముహూర్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఉరుకులు పరుగులు కాలంలో మనిషికి మానసిక ప్రశాంతత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అలమండ చలమయ్య, మాజీ కౌన్సిలర్ జువ్వెన వీర రాఘవ, ట్రస్ట్ ఛైర్మన్ వీర్రాజు, ముత్యాల రాజేశ్వరి పాల్గొన్నారు.

ఉచితంగా ఎలుకల మందు

ప్రజాశక్తి - కాజులూరు

వరి సాగులో ఎలుకల నివారణకు ఉచితంగా మందును అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మండలంలో 18,500 ఎకరాల్లో సాగు చేస్తున్నారని, ప్రస్తుతం వరి పొట్ట, ఈనిక దశలో ఉందని, ఈ దశలో ఎలుకలు నివారణను సామూహికంగా నివారణ చేయాల్సివుందన్నారు. మండలంలోని 23 రైతు సేవ కేంద్రాల వద్ద రైతులు, కౌలు రైతులకు ఉచితంగా బ్రోమో డయాలిన్ మందును అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నెయ్యి సరఫరా కాంట్రాక్టర్‌పై విచారణ జరపాలి

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ దేవస్థానానికి 2019-24 మధ్య నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై విచారణ జరిపించాలని మండల జనసేన నాయకులు మేకల కృష్ణ కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎంలకు లిఖితపూర్వకంగా లేఖను పంపినట్లు సోమవారం ఆయన మీడియాకు తెలిపారు. దేవస్థానంలో ప్రసాదం, ఇతర వంటకాలలో వినియోగించే ఆవునెయ్యిని 2019-24 మధ్య రివర్స్ ట్రెండరింగ్ పేరుతో మార్కెట్ రేట్లు కన్నా అతి తక్కువరేట్లకు ఆవునెయ్యిని కొంతమంది కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్నారని అన్నారు. నాణ్యతలేని నూనెలను ఆవునెయ్యి పేరుతో సరాఫరా చేస్తూ దేవస్థానంను మోసం చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.

వృద్ధులకు రక్షణగా ట్రిబ్యునల్స్

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వేధింపులకు గురయ్యే వృద్ధులు జిల్లా, డివిజన్ స్థాయిలో ఏర్పాటయిన ట్రిబ్యునల్స్‌ను ఆశ్రయిస్తే తగు న్యాయం లభిస్తుందని న్యాయవాది యనమల రామం అన్నారు. సోమవారం రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పిల్లలు లేదా బంధువులు శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా వేధిస్తే ట్రిబ్యునల్స్‌ను సంప్రదిస్తే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులను పిల్లలు చూడకపోయినా ట్రిబ్యునల్స్ ద్వారా భరణం ఇప్పిస్తారని అన్నారు. వృద్ధుల సహాయం కోసం 14567 హెల్ప్ లైన్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రేలంగి బా పిరాజు, రాఘవరావు పాల్గొన్నారు.

మార్కెట్లో మౌలిక వసతులు కల్పించండి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వారపు సంత మార్కెట్లో మౌలిక వసతులు కల్పించాలని సంత మార్కెట్ కూరగాయల వర్తక సంఘం నూతన కమిటీ సభ్యులు కోరారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజును కమిటీ అధ్యక్షులు కడియం శ్రీను, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ కలిసి వినతిపత్రాన్ని అందించారు. అనేక సంవత్సరాలుగా సంత వ్యాపారులు మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సంత మార్కెట్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

రాఘురామ, నానాజీలను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫ్లెక్సీని చించివేసిన ఎంఎల్ఎ రఘురామకృష్ణంరాజును, వైద్యుడు ఉమామహేశ్వరరావుపై దాడికి పాల్పడిన పంతం నానాజీలను సస్పెండ్ చేయాలని మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమంలో జక్కల ప్రసాద్ బాబు, దడాల జగదీశ్వరరావు, పెయ్యల శ్రీనివాసరావు, దున్న గౌతం, వడ్డి విజయ్ కుమార్, నేతల నాగార్జున, గుత్రాల భరతుడు పాల్గొన్నారు.

సంక్షోభంలోను సంక్షేమం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నా సంక్షేమం అందించే లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. సోమవారం నగరంలోని జగన్నాథపురం, ఎన్‌టిఆర్ నగర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఆ సందర్భంగా కొండబాబు మాట్లాడారు. గత 100 రోజుల పాలనలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకలను అమలు చేసేందుకు కార్యచరణతో అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ కమిషనర్ మనోహర్, సెక్రటరీ ఏసుబాబు, తహశీల్దార్ జితేంద్ర, టిపిఆర్ఒ శైలజ, నాయకులు మల్లిపూడి వీరు, పంతాడి రాజు, రహీమ్, దుర్గారావు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో ఉద్యోగ, ఉద్యమ సంఘం నేతల భేటీ

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉద్యోగ, ఉద్యమ జెఎసి నేతలు సోమవారం కలెక్టర్ షాన్ మోహన్‌తో భేటీ అయ్యారు. గత ప్రభుత్వం హయాంలో వైసిపి ఎంఎల్‌సి అనంతబాబు చేతిలో హత్యకు గురైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం విషయం, ఆయన తల్లిదండ్రులకు అందవలసిన రాయితీలు, పెన్షన్ భూమి విషయమై నేటికీ న్యాయం జరగలేదనిరిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్ ఆయనకు వినతిపత్రం ఇచ్చి తల్లిదండ్రులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగ జెఎసి మాజీ అధ్యక్షులు బూరిగ ఆశీర్వాదం, జెఎసి అధ్యక్షులు రామ్మోహన్‌రావు, దళిత నేతలు ధనరాశి శ్యాంసుందర్, తాడి బాబ్జి, పిల్లి శివకుమార్, సిద్ధాంతుల కొండబాబు, బుంగ సతీష్, మురారి రవికుమార్, డోకుబుర్ర భద్రం, నవీన్ రాజ్, సత్యనారాయణ జిల్లాలో జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, ఆర్ఎంసి హెచ్ఒడి డాక్టర్ ఉమామహేశ్వరరావుపై దాడి విషయాలను ప్రస్తావించారు. జిల్లా రెవెన్యూ అధ్యక్షులు పితాని త్రినాథ్, ఉద్యోగ సంఘాల జెఎసి నేతలు డాక్టర్‌పై జరిగిన దాడిని ఖండించారు. ప్రిన్సిపల్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఎంఎల్ఎను కలిసిన డిఎస్‌పి

సామర్లకోట: పెద్దాపురం డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన డి.శ్రీహరిరాజు ఎంఎల్ఎ చినరాజప్పను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఆదివారం ఆయన డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన విషయం విధితమే.

అభయారణ్యంలో ఫారెస్ట్ ట్రైనీ విద్యార్థులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

హైదరాబాదుకు చెందిన ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు సోమవారం కోరంగి అభయారణ్యాన్ని, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం (సిబిఇటి) సందర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్ మడ అడవుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఒలు కె.మహేష్, పి. సంధ్యారాణి, ధనలక్ష్మి, మధుబాబు, అకాడమీ డైరెక్టర్ ఎవి.రమణమూర్తి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి - కరప

మండలంలోని వేళంగి మెర్లాస్ జడ్‌పి ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు నిర్వహించారు. చెస్, ఖో-ఖో, బ్యాడ్మింటన్ అండర్-14, అండర్-17 విభాగాలలో పోటీలను పాఠశాల హెచ్ఎం కె. భారతి ప్రారంభించారు. మండల కో-ఆర్డినేటర్ కె. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పాఠశాల పీడీ సిహెచ్.కృష్ణ, కరప పాఠశాల పీడీ చంద్రశేఖర్ ఈ పోటీలు నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు కాకినాడ రూరల్ నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనుటకు అర్హత సాధించారని తెలిపారు.

సైన్స్ ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

అల్లంరాజు చారిటబుల్ ట్రస్ట్, క్రియా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిటి సైన్స్ సెంటర్లో విద్యార్థులకు పలు సైన్స్ అంశాలపై అవగాహన కల్పించారు. కాకినాడ రెడ్ క్రాస్ సొసైటీ విద్యార్థులు సైన్స్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీనివాస్ అంగవైకల్యం కలిగిన విద్యార్థులకు వారి స్థాయిలో అనేక ప్రయోగాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ సెంటర్ సహాయకురాలు కె.సునీత, రెడ్ క్రాస్ సొసైటీ టీచర్లు పాల్గొన్నారు.

తాత్కాలికంగా బాలుర వసతిగృహం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక కోనేటి వీధిలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బాలుర వసతి గృహాన్ని స్థానిక ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సోమవారం ప్రారంభించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వసతి గృహం శిథిలావస్థకు చేరడంతో తాత్కాలిక వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల మాట్లాడారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సమకూర్చిన చాపలు, టిడిపి నాయకుడు కొత్త కొండబాబు ఆర్థిక సాయంతో ఇన్వర్టర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు, మణిబాబు, కృష్ణవర్మ, హాస్టల్ వార్డెన్ ప్రభాకర్ పాల్గొన్నారు

యానాం వార్తలు

వేట నిషేధ బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - యానాం

ఒఎన్‌జిసి ద్వారా నియోజకవర్గంలో ఉన్న మత్స్యకారులకు చెల్లించాల్సిన 9 నెలల వేట నిషేధ బకాయిలు తక్షణమే చెల్లించాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. సోమవారం ఒఎన్‌జిసి ఇడి రత్నేష్ కుమార్‌ను ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బకాయిలను విడుదల చేయాలని కోరిన దానిపై ఇడి సానుకూలంగా స్పందించారని, 3, 4 రోజుల్లో సుమారు 5289 మంది లబ్ధిదారులకు వేట నిషేధ బకాయిలు ప్రభుత్వ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారన్నారు.

డ్రీమ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - యానాం

యానాం రీజియన్‌లో సమగ్ర శిక్ష శాఖ ద్వారా నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో స్థానిక డ్రీమ్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. బేటి బచావో బేటి పడావో అనే అంశంపై హైస్కూల్ స్థాయిలో ఒ.సతీష్, రీజియన్ పరిధిలో ద్వితీయ స్థానంలోనూ, కన్సోలేషన్లో ఎస్ వైష్ణవి, మల్లాడి ప్రశాంత్ లు విజేతలుగా నిలిచారు. ఈ మేరకు సోమవారం ఆర్ఎఒ మునిస్వామి చేతుల మీదుగా వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎడిపిసి కమిడి ప్రభాకర్‌రావు, సోషల్ వెల్ఫేర్ అధికారి రెయ్యి శ్రీనివాస్ పాల్గొన్నారు.

హెచ్చరిక

నా క్లయింటు వాసంశెట్టి భాగ్యలక్ష్మి అనే బొబ్బిలి భాగ్యలక్ష్మి, W/o. బొబ్బిలి జె.అనంతకుమార్ (D/o. వాసంశెట్టి అనంతలక్ష్మి మరియు వాసంశెట్టి సూర్యనారాయణ) రాజమండ్రి వాస్తవ్యులు ఇచ్చిన సంజాయిషీపై ఈ ప్రకటన జారీ చేయడమైనది.

1) నా క్లయింటు తల్లి గారైన వాసంశెట్టి అనంతలక్ష్మి గార్కి ఆర్.ఎస్. నెం. 351-5 సమీప డోర్ నెం. 3-170 వెంకటాయపాలెం, ద్రాక్షారామ సబ్ రిIIలో చేరిన రామచంద్రాపురం మండలం, డాII బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 484 చIIగIIలతో కూడి ఇంటి స్థలం కలదు. ఆమె ఎటువంటి వీలునామా వ్రాయకుండా దివి. 05-09-2016వ తేదీన రాజమహేంద్రవరం జాంపేట, పోలీస్ క్వార్టర్స్‌లో డోర్ నెం. 44-17-84/1 లో చనిపోయినది.

2) నా క్లయింటు ఆమె తండ్రి వాసంశెట్టి సూర్యనారాయణ సదరాస్తికి సమాన హక్కుదార్లు. వీరు రాజమహేంద్రవరం అర్బన్ (మండల రెవిన్యూ అధికారి) తహశీల్దార్ గారి వద్ద ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ దివి. 18-10-2016 లో పొందియున్నారు.

3) సదరాస్తిని నా క్లయింటు సంతకం లేకుండా ఎవరైనా కొన్నా, అమ్మినా అది చెల్లనేరదు. నా క్లయింటును బైండు చేయవు. కావున ఎవరైనా సదరాస్తి కొన్న యెడల వారు నష్టపోవుదురు మరియు నా క్లయింటు వారిపై చట్టపరమైన తీసుకునే సివిల్, క్రిమినల్ కేసులకు బాధ్యులు అగుదురని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

అల్లంకి రఘురామ్, అడ్వకేట్
జాంపేట, రాజమహేంద్రవరం
సెల్: 92474 65589

PASSPORT LOST

I, **MANUPATI DHANALAKSHMI,** W/o **Manupati Papa Rao,** R/o D. No.3-94, Mainroad, Narendrapuram P Gannavaram Mandal, Dr.B.R Ambedkar Konaseema Dist, A P -533229, I lost my **PASSPORT (No.S8813090)** while Iam going to take xerox at P.Gannavaram on 10-09-2024, If any one found Please Contact Cell:9441228591

దస్తావేజులు పోయినవి

డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, మాచవరం గ్రామం, డోర్ నెం. 9-229లో నివాసముంటున్నాను. వాఆర.సిసి. బిల్డింగ్ కు సంబందించిన ద.నెం. **1561/2018,** ద.నెం. **237/2007** గల రెండు దస్తావేజులు జిరాక్స్ తీయించేందుకు మా ఇంటి నుండి వెళుతుండగా దారిలో పడిపోయినవి దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు తెలియపర్చవలెను.

బొర్రా నరసింహమూర్తి,
తండ్రి. కొండలరావు,
డోర్‌నెం. 9-229, మాచవరం, అంబాజీపేట మండలం. డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిలా సెల్ : 96404 64617

ఒరిజినల్ దస్తావేజు పోయినది

హైదరాబాద్ కుతుబుల్లాపూర్‌కు చెందిన శింగులూరి నాగేశ్వరరావు గారి భార్య శ్రీమతి శింగులూరి సుబ్బలక్ష్మీ అను నాకు చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 1357/2012 నెంబరుతో రిజిష్టర్డ్ కాబడిన ఇంటి స్థలం కలదు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సదరు ఆస్థిపై ఋణము కొరకు ది. 06-09-2024వ తేదీన నా భర్త స్వగ్రామమైన తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు వచ్చినాను. కొవ్వూరులో నా యొక్క ఆస్థిని తనఖా పెట్టి ఋణము పొందుటకుగాను బంధువుల ద్వారా ప్రయత్నించగా ఒరిజినల్ దస్తావేజుకు నకళ్ళు అడగడంతో కొవ్వూరులో మెయిన్ రోడ్డులో గల జిరాక్స్ సెంటర్‌కు ది. 11-09-2024వ తేదీన ఒరిజినల్ దస్తావేజు తీసుకుని వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి.

కావున పైన తెలిపిన రిజిష్టర్డ్ ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాను.

శింగులూరి సుబ్బలక్ష్మీ
భర్త:- నాగేశ్వరరావు, డోర్ నెం: 8-6-6
8వ వార్డు, శనివారపు వారి వీధి,
కొవ్వూరు, సెల్: 8074143028

In the Court of the IVth Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 1198/2023

Between:
Pithani Satyanarayana ...*Plaintiff*
AND
Golthu Venkateswara Rao ...*Defendant*

To:
Respondent: Golthu Venkateswara Rao, S/o. Guraiah, aged 60 years, Business, R/o. D.No. 12-6-3, Aryapuram, A.B.Nageswara Rao Road, Rajahmundry - 533104, E.G.District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్లు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 14-10-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గంII 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 14-10-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
డి.సుబ్రహ్మణ్యం
వి.వి.ఎస్.ఎల్.కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుభద్ర ఆర్కేడ్
కాకినాడ, సెల్: 9849715132

In the Court of the IVth Additional Junior Civil Judge at Kakinada
I.A. No. 885/2023 in O.S. No. 1198/2023

Between:
Pithani Satyanarayana ...*Petitioner/ Plaintiff*
AND
Golthu Venkateswara Rao ...*Respondent/ Defendant*

To:
Respondent: Golthu Venkateswara Rao, S/o. Guraiah, aged 60 years, Business, R/o. D.No. 12-6-3, Aryapuram, A.B.Nageswara Rao Road, Rajahmundry - 533104, E.G.District.

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 14-10-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గంII 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 14-10-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
డి.సుబ్రహ్మణ్యం
వి.వి.ఎస్.ఎల్.కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుభద్ర ఆర్కేడ్
కాకినాడ, సెల్: 9849715132

IN THE COURT OF HON'BLE V ADDL.JUNIOR CIVIL JUDGE: KAKINADA
O.SNO:760/2024

Between:
Gandi Nagababu ....Plaintiff
And:
NunnaSuryanarayana ....Defendant
To
Defendant: Nunna Suryanarayana, S/o.Ramarao, R/o.Flat No.403, 4th Floor, Rama Bhanu Apartment, Digumarti Street, Opp: Vikas College, Kakinada.

Please take notice that the above suit filed by plaintiff against you stands posted to **15.10.2024** for your appearance in person or through your counsel at **10.30** a.m. before the above Hon'ble Court. Failing which the matter shall be decided by the Hon'ble Court in your absence as per law.

"BY ORDER OF THE HON'BLE COURT"
J.VENKATESWARLU
ADVOCATE
KAKINADA
CELL:9290128640

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
క్రెడిటర్ ఐ.పి.నెం.12/2023

Between:
చక్కా వీరనాగ రామ విశ్వేశ్వరరావు ...పిటిషనరు
And
చుక్కా శ్రీనివాస్ వగైరాలు ...రెస్పాండెంట్లు
1.వ. రెస్పాండెంటు
చుక్కా శ్రీనివాస్ S/o వెంకట్రావు(లేటు) డోరు.నెం.17-3-11, దండుగంగమ్మవీధి, రైస్‌పేట, రామచంద్రపురం(టౌన్ మరియు మండలం), డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా, రామచంద్రపురం ...P.J.C.J

పై నెంబరు గ్రంధములో 1వ రెస్పాండెంటు అయిన చుక్కా శ్రీనివాస్‌కు కోర్టుద్వారా నోటీసులు అమలు జరుపు నిమిత్తము ఎన్నిసార్లు బేటాలు కట్టినన్ను, సదరు 1.వ.రెస్పాండెంటు ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు తీసుకోకుండా aviod చేయుచున్నారు. సదరు పై నెంబరు గ్రంధములో 1.వ.రెస్పాండెంట్కు నోటీసు అమలు జరుపు నిమిత్తము ది.**30-09-2024** తేదీనకు వాయిదా అయివున్నది. కాబట్టి సదరు 1.వ.రెస్పాండెంటుకు ఎట్టి ఆక్షేపణలు/అభ్యంతరములు వున్ననూ పైన వివరించిన తేదీ అనగా ది.**30-09-2024** తేదీన ఉదయం గం**10.30** నిIIలకు ఆక్షేపణలు, స్వయంగా గాని ప్లీడరు గారు ద్వారా గాని తెలియచేసుకోవలసినదిగా యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

వాకలపూడి జయశంకర్
రామచంద్రపురం అడ్వకేటు,రామచంద్రపురం
20-09-2024 సెల్ : 9440886797

GOVERNMENT OF PUDUCHERRY
ELECTRICITY DEPARTMENT
137, N.S.C. Bose Road, Puducherry - 605 001

No. 2-3/ED/Estt./A5/2024 **Puducherry, dated: 20-05-2024**

NOTIFICATION

The Notification No.2-8/ED/Estt./A.3/2008, dated 27-02-2009 issued in the leading local dailies in Puducherry / Karaikal / Mahe / Yanam regions for filling up of vacancies in the post of Tester by direct recruitment in the Electricity Department, Puducherry.
STANDS CANCELLED.

T.CHANEMOUGAM
Superintending Engineer - cum - Head of Department
Electricity Department

No. 215/DIP/Ad(Press)/2024-25

మండల ప్రజాపరిషత్ కార్యాలయము - కె.గంగవరం
కోటిపల్లి ఫెర్రీ టెండర్-కమ్-బహిరంగ వేలము ప్రకటన

ఆ.క. నెం. ఎస్/02/2022 **ది.వి.18-09-2024**

ది.వి. **30-09-2024వ తేదీ సోమవారం** రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయము, కె.గంగవరం నందు మండల ప్రజాపరిషత్ ఆధీనములో గల కోటిపల్లి ఫెర్రీ వేలం 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు **ది.వి.01-04-2024 నుండి 31-03-2025** వరకు టోలు వసూలు చేసుకొనుటకు సీల్డు టెండరుతో కూడిన బహిరంగ వేలము నిర్వహించబడును. కావున ఆసక్తి గల కాంట్రాక్టర్లు బహిరంగ వేలములో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వేలము వివరణ సంగ్రహణ:

1.	ఫెర్రీ వివరము	: కోటిపల్లి ఫెర్రీ, కె.గంగవరం మండలం, ఉమ్మడి తూ.గో.జిల్లా
2.	టోలు వసూలు చేయు కాలము	: ది.వి.01-04-2024 నుండి 31-03-2025 వరకూ,
3.	ప్రారంభ పాట మొత్తము	: రూ.74,93,530/-
4.	డిపాజిట్టు	: రూ.14,98,706/-(బ్యాంక్ నందు MPDO, కె.గంగవరం పేరున : తీసిన డ్రాఫ్ట్ / బ్యాంకరు చెక్కు.)
5.	పాట సొమ్ము చెల్లించు విధానము	: ముందుగా 40% తదుపరి 3 నెలల లోపున 60% చొప్పున మొత్తం : సొమ్ము జమ చేయవలెను.
6.	సాల్వెన్సీ మొత్తము	: రూ.74,93,530/-
7.	ఎ) టెండరు షెడ్యూలు ఖరీదు	: రూ.2,000/-
	బి) సేల్సు టాక్స్	: రూ.250/-
	సి) షెడ్యూలు ఖరీదు చెల్లించవలసిన	: 8448-00-109-01-06-002-001 మండల ప్రజా పరిషత్, : కె.గంగవరం పద్దునకు, చలానా ద్వారా జమ చేయవలెను.
8.	టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ఆఖరు తేదీ.	: 27-09-2024 శుక్రవారము సాయంత్రం గం.05.00 ని.ల వరకూ
9.	ధ్రువ పత్రములు స్వీకరించుటకు, EMD స్వీకరించుట మరియు ఎంట్రీ పాస్‌లు, జారీ చేయుటకు ఆఖరు తేదీ.	: 28-09-2024, శనివారము సాయంత్రం గం. 5.00 ని.ల వరకూ
10.	సీల్డు టెండర్లు స్వీకరించు తేదీ & సమయము	: 30-09-2024, సోమవారము మధ్యాహ్నం గం.12.00 ని.ల వరకూ
11.	బహిరంగ వేలము తేదీ & సమయము	: 30-09-2024, సోమవారము మధ్యాహ్నం గం.2.00 ని.ల నుండి
12.	సీల్డు టెండర్లు తెరుచుటకు తేది & సమయము	: 30-09-2024, బహిరంగ వేలం ముగిసిన పిదప సీల్డు టెండరు తెరవబడును
13.	టెండర్లు తెరుచుటకు/బహిరంగ వేలము జరుగు స్థలము	: మండల ప్రజా పరిషత్ కార్యాలయము, కె.గంగవరం మండలం.
14.	వేలము నిర్వహించు అధికారి	: మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కె.గంగవరం మండలం వారిచే లేదా, : వారి అనుమతి పొందిన వారిచే గానీ నిర్వహించబడును. ఫోన్ నెం: 08857-255430

15. జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, కాకినాడ వారి సూచనలు మేరకు హెచ్చుపాటపై 18% సర్వీసు టాక్స్ వసూలు చేయబడును.

టెండరు షరతులు ఇతర వివరములకు కె.గంగవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు పనిచేయు దినముల యందు సంప్రదించవచ్చును.

కె.గంగవరం.
తేది. 18-09-2024

సం/- **యన్.శ్రీనివాస్‌రావు**
మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండల ప్రజాపరిషత్, కె.గంగవరం మండలం